కథ

# నాడు-నేడు

## 19 2వ సంవత్సరం.

స్వాతంత్ర్య నుడు ఉదయించాలా, వద్దా అని భయం భయంగా ఎదురు స్తున్న చీకటి వెలుగుల సంధికాలం. దేశంలో క్విట్ ఇండియా ద్యమం బలంగా సాగుతున్న రోజులు.

ఒక్కొక్క వ్యక్తి- దేశభక్తి, సత్యం, అహింస, యం లాంటి ఉదాత్త భావాల్ని నింపుకొని సమస్త శక్తీ రబోసి ఆంగ్లేయ పాలనను ఎదిరిస్తున్న మహోజ్వల యం.

అప్పటికే దేశంలో రైళ్ళు పరుగులు తీ న్నాయి. బొగ్గు బస్సులు నడుస్తున్నాయి. పోస్టాఫీసులు నిచేస్తున్నాయి.

పెద్ద పట్టణాలకు ఉత్తరాలు రైళ్ళలోను, బస్సుల్లోనూ వచ్చేవి. చిన్న చిన్న గ్రామాలకు వచ్చే ఉత్తరాలు తక్కువే. బస్సులుండేవి కాదు. అందువల్ల తపాలా శాఖ ఉద్యోగులే ఉత్తరాల సంచి భుజాన తగిలించుకొని 15, 20 మైళ్ళు నడిచి ఆ గ్రామాల్లో ఉత్తరాలు బట్వాడా చేసేవారు. కార్డులు, కవర్లు అమ్మేవారు. ప్రజలిచ్చిన త్తరాల్ని పట్నం పోస్టాఫీసుకి తీసుకొచ్చి అక్కడనుంచి వాణా చేసేవారు. ఒక విధంగా మొబైల్ పోస్టాఫీసుల మాట. వాళ్ళని రన్నర్‌లు అనేవారు.

రన్నర్‌లకు దారిలో పాములు, కుక్కలు, క్కలు ఎదురయేవి. ఆత్మరక్షణ కోసం వారి వద్ద పొడవై బల్లెం ఉండేది. దానికొక మువ్వల దండ. బల్లెంని మికి తాటిస్తూ రన్నర్‌లు నడిచి వెళ్తోంటే మువ్వల ఘల్లు ఘల్లుమనేవి. ఒక్కో పోస్ట్ ఆఫీసులో ఐదుగుర రన్నర్లుండేవారు. ఒక రన్నర్ చుట్టబెట్టే గ్రామాల రూ బీట్ అనేవారు.

రామయ్యకి రన్నర్‌గా పదేళ్ళ అనుభవం అతని బీట్‌లో ఐదు గ్రామాలు. ఏజెన్సీ ప్రాంతం. అడవి ండా కొండల్ని చుట్టి వెళ్ళవలసిన గ్రామాలు. అన్నీ క గూడెంలే. వాళ్ళకి ఉత్తరాలు రావుగాని పోలీస్ స్టేషన్ అట వీశాఖ ఆఫీసుకీ ఉత్తరాలు వస్తూవుంటాయి. ఆఫీసులు కాక కొండ మొదలు గ్రామంలో ప్రభుత్వ దారి బంగ్లా వుంది. ఆ బంగ్లా దాటాక ఇంక అంతా డవే. గ్రామాలు లేనేలేవు. వేట కోసం వచ్చే దొరలు త మగా బంగ్లాలో బస చేసి, వారం పది రోజులుం తూ వుంటారు. అడపాదడపా వాళ్ళకి ఉత్తర స్తూ ఉంటాయి.

పొడవాటి తోక తలపాగా ధరించి ఖాకీ నిక్కరు తెల్ల చొక్కా దోపుకొని, చేతిలో బల్లెం, ఘల్లుఘల్లు వ్వల సంగీతంతో కోయగూడెంలోంచి నడిచి వెళ్ళే రామయ్యని- గుడిశెల్లోంచి బయటకొచ్చి అందరు ఆశ్చర్యంగా, ఆరాధనగా చూస్తూ ఉండిపోయేవార వారి కళ్ళకతడొక యోధునిలాగ, దేవుని నుంచి కబుర తీసుకొచ్చే దూతలాగ కనిపిస్తాడు.

ఆరోజు కొండ మొదలు బంగ్లాలో బట్వాడ ఒక కవరు వుంది. రామయ్య బంగ్లా కాంపౌండ్ గేటు తెరిచి రెండడుగులు వేశాడు.ఆ గేటుకీ బంగ్లాకీ మధ్య పచ్చిక పరుచుకొని ఉంది. ఆ లాన్‌లో వేసుకున్న వాలుకుర్చీలో- కాళ్ళు ఎదుటి స్టూలుమీదకు చాపుకొని, సూర్యకాంతి పడకుండా ముఖం మీదకు టోపీ లాక్కుని తెల్లదొరగారు రిలాక్స్ అవుతున్నారు.

ఆయన ప్రక్కనే వున్న టీపాయ్ మీద విస్కీబాటిల్, ప్లేటులో ఫ్రై చేసిన మాంసం ముక్కలు, మరో ప్లేటులో వేపిన జీడిపప్పు.

ఇటు ప్రక్క-ముందుకు చాపిన కాళ్ళమధ్య తలపెట్టుకొని దొరగారి కంటే దర్జాగా ఆయనగారి కుక్కగారు రిలాక్స్ అవుతున్నారు.

గేటు చప్పుడు వింటూనే కుక్కగారు తల ఎత్తకుండానే ఒక కన్ను తెరిచి చూశారు. రామయ్య ముందుకు రెండడుగులు వేయగానే కుక్కగారు రెండో కన్నూ తెరిచారు. మరో అడుగు వేశాడు రామయ్య. కుక్కగారు తల పైకెత్తి నిదానంగా చూశారు. రామయ్య మరో అడుగు వేయగానే - హౌరా! ఎంత సాహసం!- అన్నట్టు గుర్రుమన్నారు కుక్కలుంగారు.

రామయ్య ఠక్కున ఆగిపోయాడు. దొరగారు తన రాకను గమనించలేదు కాబోలు అనుకొని "బాబుగారూ! బాబుగారూ!" అని పిలిచాడుగాని బాబుగారిలో చలనం లేదు. అయితే కుక్కగారు మాత్రం పౌరుషంగా అరిచి నిలబడ్డారు- భయంకరంగా.

ఆ అరుపు విని రామయ్య గుండె జారిపోయినా, దొరగారిలో చలనం కలిగి ముఖానికడ్డంగా వున్న టోపీని ప్రక్కన పడేసి కళ్ళు తెరిచాడాయన.

పరిస్థితి అర్థం అయిందిగాని నిన్న వేటాడి తెచ్చిన దుప్పిమాంసం విస్కీతో చేరి పొట్టలో భుక్తాయాసం, హృదయంలో కైపు కలిగిస్తోంటే ఆ మత్తులో రామయ్య ఒక కార్టూన్‌లాగ కనిపించాడు. ఆట పట్టించాలనిపించింది. దగ్గరగా రమ్మన్నట్టు రామయ్యకి సైగ చేశాడు. రామయ్య కుక్క వైపు భయం భయంగా చూస్తూ "దాన్ని అదుపులో పెట్టండి బాబయ్యా! అలాగే వస్తాను" అన్నాడు వినయంగా. ఆ వినయం మరింత మత్తెక్కించింది దొరగారికి.

ఆ రోజుల్లో ఉత్తరాల్ని చేతికి అందించడమే పద్ధతి. కాంపౌండ్‌లోకి విసిరేసి వెళ్ళిపోయే పద్ధతి లేదు.

యానం నుంచి వచ్చిన ఆ దొరగారికి తెలుగు అర్థం అవుతుంది. 'కుంచం కుంచం' మాట్లాడగలడు కూడా. రామయ్య చెప్పిందేమిటో ఆయనకర్థం అయింది. కుక్క యజమాని వైపు చూసింది. దానికే సందేశం అందిందోగాని భయంకరంగా అరుస్తూ రెండడుగులు ముందుకేసింది. రామయ్యను దగ్గరగా రమ్మని మళ్ళీ సైగ చేశాడు దొరగారు. రామయ్య బెదిరిపోయాడు.

"అయ్యగారూ! నేను డ్యూటీలో వున్న ప్రభుత్వ ఉద్యోగిని. ఆత్మరక్షణ కోసం బల్లెం ఉపయోగించే హక్కు నాకుంది. కుక్కని అదుపులో పెట్టండి అయ్యగారూ!" బ్రతిమాలుతున్నట్లు అన్నాడు.

"కమాన్" కొంటెగా పిలిచాడు దొర.

ఏదో నిర్ణయానికొచ్చినట్టు గంభీరంగా మారిపోయాడు రామయ్య.

కుక్క ఒక్కసారిగా రామయ్య మీదకు దూకడం, తక్షణం అది దూసుకొస్తున్న దిశలో రామయ్య బల్లెంని దృఢంగా పట్టుకోవడం, బల్లెం దాని పొట్టలో కసక్‌మని గుచ్చుకోవడం, భీకరంగా భౌ భౌమని అరుస్తున్న కుక్క కాస్తా దీనంగా కుయ్ కుయ్‌మని రోదిస్తూ నేలకూలడం- క్షణంలో జరిగిపోయాయి. కుక్క పొట్టలో కూరుకుపోయిన బల్లెంని పీకి మరో పోటు పొడవడానికి రామయ్య సిద్ధపడగానే సింహం లాంటి కుక్క తోకముడిచి గ్రామసింహం లాగ బంగ్లాలోకి పారిపోయింది.

రక్తసిక్తం అయిన బల్లెం ఒక చేత పట్టుకొని రెండో చేతితో సంచిలోని ఉత్తరం తీసి స్టూలు మీదుంచి చక చక వెళ్ళిపోయాడు రామయ్య.

మత్తుకాస్తా జారిపోగా దిగ్భ్రాంతిగా చూస్తుండిపోయాడు దొర.

దొరగారికి కోపం వచ్చిందనీ, ఉద్యోగం ఊడగొట్టి రామయ్యని జైలులో పెట్టడం ఖాయం అనీ అందరికీ అర్థం అయిపోయింది. ఎందుకైనా మంచిదని రామయ్య మళ్ళీ ఆ బంగ్లావైపు వెళ్ళనక్కర లేకుండా బీటు మార్చేశాడు పోస్ట్‌మాస్టర్. ఉద్యోగం ఊడినట్టూ, జైలులో పెట్టినట్టూ, భార్యాబిడ్డలు అడుక్కు తింటున్నట్టూ పీడ కలలతో వారం రోజులు నరకం అనుభవించాడు రామయ్య. ఎనిమిదోరోజు అతని పేర ప్రభుత్వపు కవరు వచ్చింది. దుర్వార్త అని భయపడి, విప్పి చదివే ధైర్యం లేక పోస్ట్‌మాస్టర్‌నే చదవమన్నాడు రామయ్య.

ప్రభుత్వ ఉత్తరవు చదివి "రామయ్యా!" అని గావుకేక పెట్టాడు పోస్ట్‌మాస్టర్. భడేల్‌మని రామయ్య కింద పడిపోయాడు.

అతని ముఖాన నీళ్ళు కొట్టి, స్పృహ రాగానే పోస్ట్‌మాస్టర్ చెప్పాడు.

"డ్యూటీ పట్ల నీ అంకిత భావానికి మెచ్చి ప్రభుత్వం నీకు వంద రూపాయిలు బహుమతి ప్రకటించిందోయ్."

రామయ్య మళ్ళీ భడేల్ మని పడిపోయాడు!

★ ★ ★

2000వ సంవత్సరం...

తెల్లదొరల్ని తరిమేసి- దేశం నల్లదొరల పాలనలోకి వచ్చి యాభై మూడేళ్ళు గడిచాక కూడా- ఏ 'తెల్ల శాసనాలకు' వ్యతిరేకంగా ప్రజలు పోరాటం జరిపారో అవే శాసనాలకు రంగుపులిమి తమ శాసనాలుగా నల్ల దొరలు అమలుపరుస్తున్న కాలం-

దేశంలో స్వతంత్ర గాలులు పచ్చి పచ్చిగా, పిచ్చిపిచ్చిగా పెచ్చరిల్లుతున్న రోజులు- గన్‌మెన్ వెంట లేకుండా ప్రజాసేవ చేయలేని నాయకులు, ఎంతమంది గన్‌మెన్‌లు వుంటే అంత ఘనంగా భావించుకునే నాయకులూ వర్ధిల్లుతున్న యుగం-



ఓ రోజు రాత్రి పదిగంటల వేళ-రైలు గేటు వేసి గేట్‌మ్యాన్ రామారావు తన క్యాబిన్‌లో కూర్చున్నప్పుడు సర్రున ఒక టాటాసుమో దూసుకొచ్చి గేటు ముందు ఆగింది. రైలు గేటు అంటే పూర్వంలాగా తలుపులు కావు. రోడ్డుకి అడ్డంగా కొంత ఎత్తున యంత్ర సాయంతో వేసే పొడవాటి రాడ్. దాన్ని కాస్త పైకి లేపి కింద నుంచి సైకిళ్ళు, స్కూటర్లు పట్టాలు దాటుతున్నాయిగాని అం కార్లు దాటలేవు.

టాటాసుమోలో ప్రజా సేవకుడుగారు చేతిలో సూటుకేసు. చుట్టూ నలుగురు గన్‌మెన్ ప్రక్క గ్రామంలో మంత్రిగారి రాక సందర్భంగా ఏర్పా చేసిన విందుకి ఆయన హాజరు కావాలి. ఇప్పటికే లస్యం అయింది.నెమలి, కృష్ణజింక, కణుజు లాంటి రకాల మాంసాహారాలు, పదిరకాల విదేశీ మద్యం, బోలెడు హంగు ఆర్భాటాలతో విందు.

అంత హంగామా ఉంటేగాని నల్లదొరలు పాలించలేరు మరి! ఎందరో వస్తారు. కాంట్రాక్టుల కోస పనుల కోసం. సూటుకేసులు చేతులు మారుతాయి ఈ అవకాశం పోతే మళ్ళీ ఎన్నేళ్ళకో.

సుమోలోని ప్రజాసేవకుడికి అసహనం ఉంది. గన్‌మెన్‌లకు మరింత దుస్సహంగా వుంది. మ కునిమిషాలు అలా గడిచాక గన్‌మెన్ సుమో దిగి క బిన్‌లోకి వెళ్ళి "ఒరేయ్ గేటు తెరవరా" అని ఆజ్ఞాపించ ు.

"కుదరదు" అన్నాడు రామారావు మొండి .

టపటపా రెండు వాయించి "తెరవరా!" ంచాడు గన్‌మెన్.

"కుదరదంటే వినరేం" ఘొత్తుకున్నాడ రామారావు.అంతే. పట్టరాని ఆగ్రహంతో వాళ్ళు రా రావుని చావబాది, కసితీరక దగ్గరలోనే వున్న పోలీస్ స్టేషన్‌కు ఈడ్చుకుపోయారు.అక్కడున్న హెడ్ కానిస్టేబ ్ అప్పలస్వామికి రామారావు తెలుసు. గన్‌మెన్‌లూ తెలుసు. పైగా గన్‌మెన్‌లది తనకన్నా తక్కువ స్థాయి.

అప్పలస్వామి గన్‌మెన్‌లను తిట్టిపోశాడు- డిపార్ట్‌మెంట్ ఆనవాయితీ ప్రకారం డిపార్ట్‌మెంట్ భాషలో-

ఇంటర్‌లాకింగ్ వల్ల సిగ్నల్ రెక్క కిందకు వాలితే- వేసిన గేటు తెరవడం అవదు. గేటు తెరవాలంటే రెక్క యథాస్థానానికి రావాలి.

"ఆ మాత్రం తెలవదట్రా ఎదవల్లారా! గేటు కింద నుంచి దూరెల్లండి. సుమో పట్టాలమీద ఆగిపోయి రైలొచ్చి గుద్దితే పీడా పోతుంది. గలాటా చేసి టైమ్ వేస్ట్‌చేశారుగాని ఫర్లాంగు దూరంలో మరో గేటు తెరిచే వుంటుంది కదా. పోవచ్చు కదా! గాడిదల్లారా! డ్యూటీ మానేసి అయ్యగార్ని సుమోలో ఒదిలేసి వచ్చేశారు కదా. ఏ నక్సలైట్ అయినా అయ్యగార్ని కిడ్నాప్ చేసి డబ్బు లాక్కుపోతే- మీ ఉద్యోగాలూడి స్మశానం ప్రక్కన బజ్జీలు అమ్ముకొని బ్రతకాలిరా బడుద్దాయిల్లారా" రంకె వేశాడు అప్పలస్వామి.

మరో గేటులోంచి వెళ్ళవచ్చన్న ఐడియా తమకు కలగనందుకు రామారావు మీద కోపం వచ్చింది గన్‌మెన్‌లకు. అతగాడ్ని మళ్ళీ క్యాబిన్ వద్దకు ఈడ్చుకెళ్ళి ఒక తన్ను తన్ని, కసితీరక తుపాకీ మడమలతో అతని కాళ్ళ మీద బాది సుమో ఎక్కేశారు.

ప్రఫుల్లచంద్ర

రామారావు కాలు విరిగి కుప్పకూలిపోయాడు.

ఈ విషయం అంతా వున్నదున్నట్లు మర్నాడు పేపర్‌లో పడగానే పెనం మీద పెసరట్టులాగ కుతకుతలాడిపోయాడు ప్రజాసేవకుడు. ఇలాంటి వార్తలతో ఇమేజ్ మసకబారితే రానున్న ఎలక్షన్‌లలో సీటు గల్లంతు! అందుకని దీర్ఘంగా ఆలోచించి ఇమేజ్ కాపాడుకునేందుకు ప్లాన్ వేశాడు.మర్నాడు ఇంకో పేపర్‌లో రామారావు క్యాబిన్‌లో తాగి పడివున్నాడనీ, అతని ప్రక్కనే విస్కీబాటిల్ కూడా వుందనీ, గన్‌మెన్ అతడ్ని లేపగానే బూతులు తిడుతూ వీరంగం ఆడాడనీ- వార్తా కథనం.

ఆ మర్నాడు రైల్వే పోలీసులు 'విచారణ' జరిపి, రైల్వే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామారావుని అరెస్ట్ చేశారని మరో వార్త.

నిజ నిర్ధారణ కోసం పత్రికా విలేకరులు రామారావుని కలవకపోవడం ఒక వింత అయితే, న్యాయం కోసం పోరాడవలసిన యూనియన్ లీడర్లు నామమాత్రపు నిరసన తెలియజేసి ఊరుకోవడం మరో వింత!

★ ★ ★

నాడు- విధి నిర్వహణలో అంకిత భావానికి రామయ్య బహుమతి పొందితే, నేడు- ఆ రామయ్య మనవడు రామారావు తాతగారి నిజాయితీ పుణికి పుచ్చుకున్న కారణంగా కాలు విరగ్గొట్టించుకొని ఉద్యోగం పోగొట్టుకొని రోదిస్తూ మూల కూర్చోవడం- వింతల్లో వింత కాదా!